## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:240 | శనివారం మార్చి 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# ప్రధాని మోదీ, నేనూ చేతల మనుషులం: ట్రంప్

- ప్రధాని మోదీని, తనను తానూ “చేతల మనుషులు” గా ట్రంప్ అభివర్ణించారు.
- మాటల కంటే పనులకే తాము ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.
- భారత్-అమెరికా మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.
- ఇటీవల జరిగిన ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియాలోని యుద్ధ వాతావరణంపై చర్చించారు.
- ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తెరిచి ఉంచడంపై దృష్టి సారించారు.

2లో..



## ప్రమాదంలో సబ్‌సీ కేబుళ్లు.. ఇంటర్నెట్ సేవలపై కేంద్రం ఆరా..!



2లో..

## పోలవరం జిల్లాలో మూడు పశువులను చంపిన పెద్దపులి



దేవీపట్నం: పోలవరం జిల్లాలో పెద్దపులి హడలెత్తిస్తోంది. దేవీపట్నం మండలం కొత్తవీధి వద్ద పశువులపై దాడి చేసింది. మూడు గేదె దూడలను పులి చంపేసింది. ఘటనాస్థలాన్ని అటవీ, పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించారు. సమీపంలోనే గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఉండటంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. మునినిమిల్లి పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

# మరిన్ని ఎస్-400లు కొనుగోలు చేయనున్న భారత్..!

ఆపరేషన్ సిందూర్‌లో గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 (ట్రా-400) సత్తా చాటిన విషయం తెలిసిందే. దీంతో వీటిని మరిన్ని కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు నేడు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో కీలక ప్రతిపాదనలను సమీక్షించి, పలు పెద్ద ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇచ్చే అవకాశం ఉంది. వీటిలో ఐదు ఎస్-400 క్షిపణి వ్యవస్థలతో పాటు..

2లో..



## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది:



2లో▸

అమరావతి: పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. “ అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం” అని చంద్రబాబు అన్నారు.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



2లో▸

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు.

# కమనీయం.. సీతారామ కళ్యాణం

మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం
పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు
పలవురు మంత్రులు, ప్రముఖుల రాక



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

2లో▸

# రామనవమి వేళ

## అద్భుత దృశ్యం..

# అయోధ్యరాముడికి ‘సూర్యతిలకం’

- శాస్త్రీయ పరిజ్ఞానం: బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ మరియు CBRI శాస్త్రవేత్తలు అత్యంత ఖచ్చితత్వంతో ఈ వ్యవస్థను రూపొందించారు.
- ఆప్టికల్ మెకానిజం: గర్భగుడిలోకి నేరుగా సూర్యకాంతి ప్రసరించదు కాబట్టి, ఆలయ పైభాగం నుండి అద్దాలు మరియు కటకాల (లావటకాల) ద్వారా కాంతిని మళ్లించి, సరిగ్గా బాలరాముడి నుదుటిపై కేంద్రీకరించేలా చేశారు.



2లో▸

## శోభాయాత్రకు 3వేల మందితో బందోబస్తు: సీపీ సజ్జనార్



2లో▸

## వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ చేసే పరిస్థితులు తలెత్తవు: శ్రీనివాస వర్మ



2లో▸

## నాగార్జునసాగర్‌కు రానున్న 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు



నాగార్జునసాగర్: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనానికి శనివారం 22 దేశాలకు చెందిన బౌద్ధ ప్రతినిధులు రానున్నట్లు బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటకం, బుద్ధవనం, వియత్నాం బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రపంచ శాంతిపై అంతర్జాతీయ బౌద్ధ సదస్సు 2026'లో 22 దేశాలకు చెందిన బౌద్ధ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న బౌద్ధ ప్రతినిధులు శనివారం సాగర్‌ను సందర్శిస్తారన్నారు.
ఉదయం 10 గంటలకు బుద్ధవనానికి చేరుకునే వీరు బుద్ధచరిత వనం, మహా స్తూపం, జాతక పార్కు, తదితర ప్రాంతాలను తిలకించి బుద్ధ పాదుకల వద్ద పుష్పాంజలి ఘటిస్తారని తెలిపారు. అనంతరం నాగార్జునకొండ చూస్తారని పేర్కొన్నారు. శ్రీలంక దేశపు బుద్ధశాసన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిదుమ సునీల్ సెనెవి, వియత్నాం బౌద్ధ సంఘం ఉపాధ్యక్షుడు తిచ్ నహత్ తు, శ్రీలంక దేశపు ఉన్నత స్థాయి ముఖ్య పీఠాధిపతి అగ్గరహేరా కసప మహా తేరో, సౌత్ కొరియా గ్లోబల్ పీస్ అంబాసిడర్ మున్ యోంగ్ జో తదితరులు సందర్శించనున్నట్లు వివరించారు.

## పారాక్వాట్ మందును తక్షణం నిషేధించాలి: కడియం కావ్య



దిల్లీ: రైతుల పాలిట ప్రాణాంతకంగా మారిన పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డిమందును వెంటనే నిషేధించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె శుక్రవారం లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశంపై మాట్లాడారు. "అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుగా పారాక్వాట్‌ను అంతర్జాతీయంగా గుర్తించారు. అది ఎక్కువగా పీల్చినా, శరీరంపై పడినా మనిషి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారి, ప్రాణాలు పోయే అవకాశం ఉంది. రైతులు తరచూ ఉపయోగించే ఈ విషపూరిత పురుగుమందుకు విరుగుడు లేదు. దీని వినియోగం వల్ల నేల, నీరు విషతుల్యమవుతోంది. ఇప్పటికే దీన్ని 70 దేశాలు నిషేధించినందున భారత ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. ఈ మందును శాశ్వతంగా నిషేధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేనందున కేంద్రమే ఆ దిశగా తక్షణం స్పందించాలి" అని ఎంపీ కావ్య డిమాండ్ చేశారు.

## జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కిరణ్ ముదల్కర్ కొత్తగూడెం లీగల్::

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదిల్కర్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం రాత్రి 11 గంటల వరకు ఓట్లు లెక్కింపు జరపగా అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ ముదల్కర్ ఉపాధ్యక్షురాలు -1 గా షాజహాన్ పర్వీన్, ఉపాధ్యక్షుడు-2 గా కాటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా గడిపల్లి మహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శిగా గడదాసు నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా జి.సంధ్యారాణి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిలు గా బానోతు దేవదాస్ , నకిరేకంటి ఉమ లు గెలుపొందారు. 328 ఓట్లకు గాను 309 ఓట్లు పోలయ్యాయి. మహిళా రిప్రజెంటేటివ్ గా మల్లెల ఉషారాణి ఏకగ్రీవము అయిన విషయం విధితమే.

## రామనవమి వేళ అద్భుత దృశ్యం.. అయోధ్యరాముడికి 'సూర్యతిలకం'

మొదటి పేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయం లో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన మూడో శ్రీరామ నవమి ఇది. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై 'సూర్య తిలకం ' చూసి భక్తులు పరవశించారు. ఈ పండగ వేళ... స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు.
అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటుచేశారు. అక్కడినుంచి పైపు లోపలికి కాంతి ప్రసరించి తిలకం వలే కన్పిస్తోంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు,
పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు.
ప్రతి శ్రీరామనవమి రోజున..
ప్రతి శ్రీరామ నవమి రోజున బాలరాముడి నుదుటిపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అందుకోసం గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ శ్రీరామనవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించారు.

## మరిన్ని ఎస్-400లు కొనుగోలు చేయనున్న భారత్..!

మొదటి పేజీ తరువాయి

60 మధ్యశ్రేణి రవాణా విమానాలు కూడా ఉన్నాయి. త్రివిధ దళాల్లో ఆయుధ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.
భారత వైమానిక దళం కోసం నాలుగు స్క్వాడ్రన్ల రిమోట్లీ పైలట్ స్ట్రైక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 800 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలిగే బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేయాలన్న ప్రతిపాదనను సమీక్షించనున్నట్లు రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన రక్షణ సేకరణ మండలి (డీఏసీ) వెల్లడించింది. ఆధునిక యుద్ధంలో విరివిగా డ్రోన్లు వినియోగిస్తుండడంతో.. భారత పదాతిదళ విభాగాలలో ప్రత్యేక డ్రోన్ రెజిమెంట్లు, ప్రత్యేక క్షిపణి దళాల ఏర్పాటు గురించి కూడా చర్చించనున్నారు

## ప్రధాని మోదీ, నేనూ చేతల మనుషులం: ట్రంప్

మొదటి పేజీ తరువాయి

భారత ప్రధాని నరేంద్రమోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు . మోదీ, తానూ చేతల మనుషులమంటూ వ్యాఖ్యానించారు. అయితే ఈ మాట చాలామందికి వర్తించదన్నారు. భారత్‌తో బంధం రానున్న రోజుల్లో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ ట్రంప్ మాటలను భారత్‌లోని యూఎస్ ఎంబసీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలపై ప్రభావం చూపుతోన్న తరుణంలో అమెరికా నుంచి ఈ స్పందన వచ్చింది.ఇదిలాఉంటే.. రెండురోజుల క్రితం మోదీ కి ట్రంప్ ఫోన్ చేసిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. హర్మూజ్ జలసంధిని తెరిచిఉంచాల్సిన ఆవశ్యకత పైనా చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ సంభాషణ గురించి మోదీ కూడా స్పందించారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

## శోభాయాత్రకు 3వేల మందితో బందోబస్తు: సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు.
"నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలి" అని సజ్జనార్ కోరారు.

## ప్రమాదంలో సబ్‌సీ కేబుళ్లు..

### ఇంటర్నెట్ సేవలపై కేంద్రం ఆరా..!

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్‌లోని కేబుళ్లను ఇరాన్.. ఎర్ర సముద్రంలోని బాబ్ అల్ మందేబ్ జలసంధిలోని సముద్రగర్భ కేబుళ్లను హూతీలు టార్గెట్ చేసే అవకాశం ఉన్నట్లు పలు దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. వీడియో కాల్స్, ఈమెయిల్స్, బ్యాంకింగ్ లావాదేవీలు, ఏఐ సర్వీసులు వంటివి కొనసాగించడానికి ప్రపంచ ఇంటర్నెట్‌కు ఈ కేబుళ్లు అత్యంత కీలకమైనవి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సబ్‌సీ కేబుల్ ఆపరేటర్లు, టెలికాం కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.
సముద్ర కేబుళ్లలో అంతరాయం ఏర్పడితే భారత్‌కు కలిగే నష్టాన్ని అంచనా వేసి, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర టెలికాం కంపెనీలను, సముద్రగర్భ కేబుల్ ఆపరేటర్లను కేంద్రం కోరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయినట్లు తెలిపాయి. భారత్ నుంచి అమెరికా, యూరప్‌లకు వెళ్లే డేటా ట్రాఫిక్‌లో దాదాపు మూడింట ఒక వంతుకు హర్మూజ్ జలసంధి ఒక కీలక మార్గంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. దానిలో కొంత ట్రాఫిక్‌ను సింగపూర్ మీదుగా మళ్లించగలిగినప్పటికీ ఆ సామర్థ్యం పరిమితంగా ఉందన్నారు.
ఇంధన ఆందోళనల వేళ.. 'లాక్‌డౌన్'పై క్లారిటీ ఇచ్చిన కేంద్రం
అంతేకాకుండా దీనికి అయ్యే ఖర్చు కూడా ఎక్కువని తెలిపారు. పసిఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గంగా తీసుకున్నా అది సుదీర్ఘంగా ఉండడం వల్ల డేటా ప్రాసెసింగ్ వేగం నెమ్మదిస్తుందన్నారు. సముద్రగర్భ మౌలిక సదుపాయాల భద్రతను నిర్ధరించడానికి ఇరాన్‌తో దౌత్య చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దాడుల వల్ల సముద్రంలోని అంతర్నిర్మిత నెట్‌వర్క్ కేబుళ్లు పూర్తిగా ధ్వంసమయ్యే అవకాశం లేదని భారతీయ సమాచార కమ్యూనికేషన్ టెక్నాలజీ సంస్థ అధికారి హర్షరామ్ తెలిపారు.

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

మొదటి పేజీ తరువాయి

యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## కమనీయం..సీతారామ కళ్యాణం

మొదటి పేజీ తరువాయి

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది:

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.
ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం: లోకేశ్
పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ చేసే పరిస్థితులు తలెత్తవు: శ్రీనివాస వర్మ

మొదటి పేజీ తరువాయి



దిల్లీ: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేసే పరిస్థితులు ఉత్పన్నం కావని కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. శుక్రవారం రాజ్యసభలో వైకాపా ఎంపీ వైవీసుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న అన్ని స్టీల్‌ప్లాంట్లలో మాదిరిగానే కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు చెప్పారు. "రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆస్తులన్నింటినీ ఆ సంస్థ శాశ్వత ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల నుంచి సాయం తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ రంగంలోని ఇతర స్టీల్‌ప్లాంట్ల తరహాలోనే ఈ చర్యలు ఉన్నాయి" అని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇవి దశలవారీగా ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం కిందికి రావని పేర్కొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు మంత్రుల పరామర్శ

ఒంగోలు రిమ్స్‌కు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి గొట్టిపాటి అన్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు- కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పించిన విప్ ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజు

**గ్రామ సీమ న్యూస్ రిపోర్టర్ శ్రీధర్**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న క్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక కల్యాణార్థం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గుడి చెరువులో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి పురపాలక సంఘం తరపున పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కలిసి ఈ వేడుకలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాలు, కోలాటాలు మరియు వేద మంత్రోచ్ఛారణల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి రాజన్న సన్నిధి వరకు సాగిన ఈ శోభాయాత్రలో భక్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగించారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద దేవస్థాన అధికారులు వీరికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మరియు పుల్కం రాజు మాట్లాడుతూ సీతారాముల పవిత్ర బంధం లోకానికి ఆదర్శమని కొనియాడారు.




రాజన్న క్షేత్రంలో జరిగే ఈ మహోత్కార్యాన్ని వచ్చే వేలాది మంది భక్తులకు మున్సిపాలిటీ తరపున పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చల్లని తాగునీరు మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించామని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వేములవాడ నియోజకవర్గం పాడిపంటలతో విలసిల్లాలని ఆ దివ్యమూర్తులను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా





- **ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో**
- **ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్**

**ఎల్కతుర్తి, మార్చి 27 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో, శివాలయ కమిటీ సభ్యుల సమక్షంలో శుక్రవారం ఉదయం 11:45 గంటలకు అభిజిత్ ముహూర్తంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.
ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల దివ్య కల్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, స్వామివారి అనుగ్రహాన్ని పొందేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి వల్బాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ధూపదీప నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, భక్తులందరూ భక్తి భావంతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమం అంతటా "శ్రీరామ జయరామ సీతారామ" నినాదాలతో ఆలయం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.
ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్, భావనారుషి, అనంతరాములు, రవీందర్ రావు, లక్ష్మణ్ రావు, శ్రావణరావు, మహేందర్, కుమార్, సుదర్శన్, రంజన్, స్వామి, రాకేష్, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

- **సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ**
- **భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం**
- **రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం**
- **శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.
భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల





తలంబ్రాలు సమర్పించారు.
మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆల్విన్ కాలనీ పరిధిలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 1, సాయి నగర్ వెస్ట్, తులసి నగర్ 2, చంద్రమ్మ కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్, మహాత్మాగాంధీ నగర్, దత్తత్రయ కాలనీ, శివమ్మా కాలనీ, శంషిగూడ ఇంద్రనగర్, ఎన్టీఆర్ నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ఆశానగర్, మొదలగు కాలనీ లలో కాలనీవాసులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగదభిరాముడు, సకల



గుణధాముడైన సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరాముని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయాంజనేయ ఆలయంలో నవగ్రహాల ప్రతిష్టాపన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 27**
ఈ పుణ్యకార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలు అందిస్తూ గ్రామ ప్రజల శ్రేయస్సు సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు
ఈ కార్యక్రమంలో వేములవాడ కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్ మామిండ్ల అమర్నా-లక్ష్మీరాజ్యం రేగుల రేణుక శ్రీకాంత్ సర్పంచ్ జంకె మధు గ్రామ సర్పంచ్ లికిత శేఖర్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత-తిరుపతి ఆలయ చైర్మన్ ఉప సర్పంచ్ పోగుల రాకేష్ వైస్ చైర్మన్ చెక్కరి తిరుపతి మండల బిజెపి కార్యదర్శి చిందాం కుమార్ బిజెపి సీనియర్ నాయకులు వార్డు సభ్యులు మంద రాజేందర్ ఎగుర్ల రాజు బాగోజు అరుణ్ కుమార్ గ్రామ బూత్ నాయకులు గంగుల ప్రసాద్ వంతడుపుల సుధాకర్ జిందం సంతోష్ లక్కకుల కుమారస్వామి బుర్ర మహేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారుగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా కొనసాగింది.



# శ్రీ కోదండరామాలయం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆక్సిజన్ మిషన్ అందజేత

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మార్చి.27**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో మానవత్వాని ప్రతిబింబించే సేవా కార్యక్రమం నిర్వహించబడింది. గంగారం గ్రామానికి చెందిన మెంతినీ సారక్క వయస్సు 60 సం రాలు (మెంతినీ సురేష్ రిపోర్టర్) తల్లి అనారోగ్యంతో హన్మకొండలోని చక్రవర్తి ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా 10 రోజులు పాటు ఐసీయూలో ఉండాల్సి వచ్చి దాదాపు రూ.1,50,000 వరకు ఖర్చు చేశారు డాక్టర్లు సూచన మేరకు ఇంటి వద్ద కూడా ఆక్సిజన్ మిషన్ అవసరం ఉండటంతో,ఈ విషయాన్ని కోదండరామలయ వైద్య కమిటీ దృష్టికి



తీసుకెళ్లారు . వెంటనే స్పందించినా ఆలయ చైర్మన్ సైపా సురేష్ నేతృత్వంలోని బృందం,సోనూ సూద్ ఫౌండేషన్ సహకారంతో దాదాపు 60 వేల విలువ చేసే ఆక్సిజన్ మిషన్ ను సమకూర్చి అందజేశారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబానికి ఆక్సిజన్ మిషన్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్ గ్రంథాలయ చైర్మన్ పల్లె సురేష్ కార్యనిర్వాహణ అధ్యక్షులు దుర్గం వేణు ,దుర్గం కృష్ణ ,గొగ్గల దిలీప్ , గొగ్గల భద్రయ్య పవన్ కళ్యాణ్, గిరిగాని రవి అలాగే గ్రామ పెద్దలు మేడ సమ్మయ్య గొగ్గల లక్ష్మయ్య దుర్గం సమ్మయ్య జనగాం పెంటయ్య,సాగర్, శ్రీను ప్రతాపని సంతోష్, గోగ్గల ప్రభాకర్ తాళ్ళ అశోక్.దార మహేందర్ తదితరులు పాల్గొన్నారు.తమకు ఆక్సిజన్ మిషన్ అందించినందుకు సారక్క కుటుంబ సభ్యులు చైర్మన్ కు నూతన కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు.ఈ సేవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అబినందిస్తున్నారు కోదండరామలయం కమిటీ చేసిన సహాయాన్ని ప్రశంసించారు.

## వీవీఐపీల ప్రయాణాలు.. డీజీసీఏ కొత్త మార్గదర్శకాలు

గవర్నర్లు, ముఖ్యమంత్రులు సహా వీవీఐపీలు, వీఐపీల విమాన, హెలికాప్టర్ల ప్రయాణాలకు సంబంధించి ఆపరేటర్లకు డీజీసీఏ నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ నియమాలతోపాటు ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలకు అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగించాలని ఆపరేటర్లకు సూచించింది. భద్రతను పణంగా పెట్టి విమానం, లేదా హెలికాప్టర్‌ను నడపాలంటూ సిబ్బందిపై ఒత్తిడి



తీసుకురాకూడదని పేర్కొంది. ప్రయాణం విషయంలో చివరి నిమిషంలో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే.. సిబ్బందితో కాకుండా సంస్థ యాజమాన్యంతో సమన్వయం చేసుకోవాలని చెప్పింది.
"ఎయిర్‌స్ట్రిప్‌లు, తాత్కాలిక హెలిప్యాడ్‌లతో ముడిపడి ఉన్న విమాన, హెలికాప్టర్ల ప్రమాదాలు, ఎన్నికల సమయంలో వీవీఐపీల ప్రయాణాలను విశ్లేషించగా.. తరచూ నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలింది. భద్రతను పణంగా పెట్టారని వెల్లడైంది. ఈ నేపథ్యంలో ప్రయాణాల సమయంలో అత్యున్నత భద్రత ప్రమాణాలను పాటించడం అత్యవసరం. ఎన్నికల సంబంధిత ప్రయాణాల సమన్వయం కోసం ప్రతి సంస్థ.. ఓ వ్యక్తిని నియమించాలి. డీజీసీఏ, ఏఏఐ, ఎన్నికల సంఘం తదితర సంస్థలు జారీ చేసిన నిబంధనలు అమలయ్యేలా చూసుకునే బాధ్యత ఆ వ్యక్తిపై ఉంటుంది"

**దేశంలోని 50% విమానాల్లో సాంకేతిక లోపాలు**
"వీవీఐపీలను తీసుకెళ్లే నాన్-షెడ్యూల్ విమానం పైలట్‌కు కనీసం 3,000 గంటల ఫ్లైయింగ్ అనుభవం ఉండాలి. హెలికాప్టర్ల విషయంలో 2,000 గంటల ఫ్లైయింగ్ అనుభవం తప్పనిసరి. ప్రయాణాన్ని కొనసాగించడం, దారి మళ్లించడం లేదా రద్దు చేయడం వంటి విషయాల్లో విమాన సిబ్బంది, ఇంజినీర్లు, నిపుణుల నిర్ణయాలను వీవీఐపీలు, వీఐపీలు గౌరవించాలి. అదేవిధంగా వాతావరణ పరిస్థితులను సిబ్బంది ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి. వీవీఐపీలను తీసుకెళ్లే నాన్-షెడ్యూల్డ్ విమానాలు, హెలికాప్టర్ల ఆపరేటర్లకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయి" అని డీజీసీఏ తెలిపింది.

# వేములవాడలో అశేష జన వాహిని నడుమ ఘనంగా సీతారామ కల్యాణం






శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం పరిధిలోని పార్కింగ్ ఆవరణలో ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారామచంద్రస్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు మున్సిపల్ తరపున పాలకవర్గ సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవాన్ని జరిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందజేశారు వేలాది మంది భక్తులు పాల్గొని సీతారాముల దివ్య కల్యాణాన్ని దర్శించుకుని పుణ్యఫలాన్ని పొందారు ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి శ్రీరామనవమి ఉత్సవాలు భక్తి ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

# గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి.. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ.

- **అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**




గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు.

శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.

గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

- **రామ నామ స్మరణతో మారుమేగిన భక్తి సంఘం**
- **స్వామి వారిని ఎస్ ఐ రహూల్ రెడ్డి దర్శించుకున్నారు,**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 27**




ఎల్లారెడ్డిపేట

శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం సందర్భంగా మార్కండేయ గుడి నుండి ఎదురు కోల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు,

మహిళలు ఎదుర్కోళ్లకు సంబంధించిన పండ్లు పలహారాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు సత్సంగ సదనం వరకు వెళ్లారు ,

బ్రాహ్మనోత్తములు బ్రహ్మశ్రీ దయానంద్ శర్మ ఆధ్వర్యంలో సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం శుక్రవారం 11: 05 నిమిషములకు అంగ రంగ వైభవంగా ఎంతో వైభవంగా జరిగింది

500 మందికి పైగా ఒకేసారి కూర్చుండి భోజనం తినే విధంగా సరికొత్త హంగులతో శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందా రాజు పేరిట భోజనాశాలను నిర్మించారు ఈ సందర్భంగా భోజనశాలను సత్సంగ సదన అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, రాములోరి కళ్యాణం సందర్భంగా ఎస్సై రాహూల్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు,సుమారు 800 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా మహిళలు అమ్మవారి కి ఒడి బియ్యం పోసి మొక్కలు చెల్లించుకున్నారు,

**అనంతరం పాల్గొన్న భక్త కోటికి** అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కమిటీ ప్రతినిధులు భూపతి సార్, రాంరెడ్డి కిషన్ రెడ్డి, ద్యాప దేవయ్య యాదవ్ గంప నాగేంద్రం గుప్తా రాము గుప్తా లక్ష్మి నారాయణ గుప్తా బోమ్మకంటి రాజయ్య గుప్తా, గుండం రాజిరెడ్డి బండారి బాల్ రెడ్డి మేగి నర్సయ్య వంగ గిరిదర్ రెడ్డి ముత్యాల పల్లవి ప్రబాకర్ రెడ్డి పోతు ఆంజనేయులు గంట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కలు చెల్లించు కున్నారు మండల కేంద్రంలో సద్ది మద్దుల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో రాచర్ల గొల్లపల్లి మూడు గుళ్ళ వద్ద బండలింగంపల్లి లో నారాయణ పూర్ లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పండగ జరిగాయి

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం

- **మార్చి 28 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి**
- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



ఈ నెల మార్చి 28న (శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం రాజేందర్ మంగళవారం ఒక ప్రకటన లో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు.

రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు

చెక్ బౌన్స్ కేసులు (చీ×ాషీ ఖంవం)

బ్యాంకు రికవరీ కేసులుమోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు (వీఖా)వివాహ బంధానికి సంబంధించిన కేసులు ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇ - చలాన్ కేసులు సైబర్ క్రైమ్ కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు టెలిఫోన్ కేసులు మనోవర్తి కేసులు కొట్టుకున్న కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ పోలేబోయిన సుజాత..

- **కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



శుక్రవారం కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారాముల వారి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సర్పంచ్ పోలేబోయిన సుజాత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్వామి వారి ఆశీస్సులు పొందుతూ గ్రామంలో శాంతి, ఐక్యత నెలకొని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న నర్నే శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28**



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పలు ఆలయాలను, శ్రీరామనవమి పందిర్లను, సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ కాలనీల్లోని రామాలయాలను సందర్శించి. సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించడం జరిగిందని చెప్పారు. అలానే, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయాల వద్ద భక్తులకు మంచినీరు, పంపిణీ వంటి ఏర్పాట్లను మాజీ కార్పొరేటర్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం రాముడు చూపిన ధర్మమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, డివిజన్ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో సమీప కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణాలను మారుమోగించారు.

# ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరైన జగదీశ్వర్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28**



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ "వెస్ట్ సాయి నగర్" లోని లిశ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మరియు వెంకటేశ్వర నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి సామెత శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు, పాపి రెడ్డి నగరలోని శ్రీ వీరాంజనేయ శివాలయం కమిటీ సభ్యులు నిర్వహించిన 'శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవ' కార్యక్రమాలకి "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్" వి.జగదీశ్వర్ గౌడ్ ని ముఖ్యఅతిధిగా ఆహ్వానించటం జరిగింది. కాలనివాసుల ఆహ్వానంమేరకు శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని శ్రీ సీత రాముల" వారికి నమస్కారుంచుకొని, ఆశీర్వాదం తీస్కొని అందరికి 'శ్రీ రామనవమి' శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ 124 డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, రామకృష్ణ గౌడ్,సీనియర్ నాయకులు అశోక్ గౌడ్,మానేపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,నవీన్ రెడ్డి,పోశెటీ,వెంకన్న,రవి కుమార్, డాన్ వెంకట్ ,వెంకట్ స్వామి సాగర్ ,భాసుపాక యాదగిరి ,శ్రీనివాస్ రెడ్డి ,విష్ణు ,శివ ,చంద్ర రెడ్డి ,విట్టల్ ,మనోజ్,శంకర్ రావు,రవి టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది.ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడిఆర్ఎఫ్ సిబ్బంది,స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాదితుడిని రక్షించి అంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది.ఆపదలో ఉన్న వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఐఐ=ఖీ) బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఐఐ=ఖీ బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్,కానిస్టేబుళ్ళు రమేష్,వినోద్ కుమార్,రాజేష్,ఫరీద్ బాబు,జమలయ్య,సాయి ఫణింద్ర,అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం,

**•తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 27, 2026:





శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణం లోని పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సతీమణి గడ్డం సరోజ, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి జిల్లాలోని క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీ, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ వేడుకలు బండి రమేష్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28



కూకట్పల్లి గ్రామంలోని శ్రీ సీత రామచంద్రస్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు పండితుల వేద ఆశీర్వాదం తీసుకున్నారు. ఈనెల 27 శ్రీరామ నవమి సందర్భంగా కూకట్పల్లి రామాలయశీతో పాటు మిగిలిన ఆలయాల్లోనూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. శ్రీరామనవమి రోజు జరగనున్న రాములవారి కళ్యాణం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై రమేష్ శనివారం కూకట్పల్లి రామాలయంలో వాటర్ వర్క్స్ విద్యుత్ పోలీస్ జిహెచ్ఎంసి అధికారులతోపాటు రామాలయం కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీ రాముల వారి కళ్యాణం సందర్భంగా ఆలయాల్లో భక్తులు రద్దీని వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరుతోపాటు అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు .ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని పోలీసు వారికి అటు అగ్నిమాపక శాఖ అధికారులతోనూ రమేష్ మాట్లాడారు. భోజనాల సమయంలో రద్దీ, తొక్కిసలాట లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు గుడెపు నాగరాజు, లక్ష్మయ్య, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఎం. శ్రీనివాసరావు, జి.నాగేశ్వర రావు, మేకల సుదర్శన్,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు....

## హైమద్‌గూడ 2 బి హెచ్ కె కాలనీలో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 27



మల్కాజిగిరి (హైమద్‌గూడ): ఆధ్యాత్మిక పరిమళాల మధ్య, భక్తుల జయజయధ్వానాల నడుమ హైమద్‌గూడ 2 బి హెచ్ కె ఫేజ్-2 కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీ కమిటీ సభ్యులు ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారుశాస్త్రోక్తంగా కళ్యాణ వేడుకలు "శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే..." అనే మంత్రోచ్ఛారణలతో కాలనీ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వేద పండితులు శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని జరిపించారు. మంగళవాయిద్యాల మధ్య సీతమ్మ వారికి ముత్యాల తలంబ్రాలు పోసి, కళ్యాణ ఘట్టాన్ని కనులపండువగా పూర్తి చేశారు. ఈ అపురూప వేడుకను వీక్షించేందుకు కాలనీ వాసులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.?ఐకమత్యానికి ప్రతీకగా అన్నదానం కళ్యాణోత్సవం అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని నివాసితులందరూ ఒకే కుటుంబంలా కలిసి మెలిసి భోజనం చేయడం విశేషం. "రామరాజ్యం అంటే అందరూ ఐకమత్యంతో ఉండటమే" అని నిరూపించేలా ఈ వేడుక సాగింది.?కమిటీ సభ్యుల కృషి ఈ వేడుక విజయవంతం కావడానికి 2 బి హెచ్ కె ఫేజ్-2 కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా ఇలాగే ఐకమత్యంతో పండుగలు జరుపుకోవాలని, శ్రీరాముడి ఆశీస్సులు కాలనీ వాసులందరిపై ఉండాలని ఈ సందర్భంగా కాలనీ పెద్దలు ఆకాంక్షించారు.

## భీమారం కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు,,

**శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**
**-సరోజ దంపతులు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 27:





భీమారం కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలను కోదండ రామాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి-పున్నం చందు, కోదండ రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ కొత్త పోటు రాజేశ్వర్ రెడ్డి - భారత లక్ష్మి, దంపతులు పట్టు వస్త్రాలు అందజేశారు, భీమారం కోదండ రామాలయ అర్చకులు తిరునగిరి కన్నయ్య, ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో వేద పండితులు, మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, శ్రీరామనవమి వేడుకలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి-సరోజ దంపతులు హాజరయ్యారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు, భీమారం గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ భక్తులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు

## సీతరాములు అందరికి ఆదర్శం

**•కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొనిఐక్యత ఫౌండేషన్ కళ్యాణ మహత్సవంలో పాల్గోన్న చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్ సీ ఓ ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఆమనగల్ మున్సిపాలిటీజంగారెడ్డి పల్లి గ్రామం అంతిరింతుర కొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,అనంతరం మాట్లాడుతూ..స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడి, పంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో..జంగారెడ్డిపల్లి కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు. ఉప్పుల రాములు,శీలం నారాయణ,శ్రీను,దుడ్డు కృష్ణ,కొండల్,రమేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు,





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 27:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో, శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు, శ్రీరామనవమి వేడుకల్లో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈ డి. సిహెచ్. చిరంజీవి దంపతులు, జిఎం (ఈ ఓ ఏం) పర్చేస్ అండ్ ఓ ఓ ఏం, శ్రీ మదన్మోహన్ దంపతులు, ఏజీఎం (ఈ ఓ ఏం) వి. వి. సుధాకర్ రెడ్డి దంపతులు, డీజీఎం ఎం. వి, వేణుగోపాల్ రావు దంపతులు, డీజీఎం, జనగామ శ్రీనివాస్ దంపతులు, డీజీఎం, డి. పంతుల దంపతులు, పవర్ మేక్ కంపెనీ నుండి వెంకటేశ్వర్లు దంపతులు శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు, పవర్ మేక్ కంపెనీ ఉద్యోగులు, ఇతర ఏజెన్సీల ఉద్యోగులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, శ్రీరామనవమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాయంత్రం వేళలో రథయాత్ర, శోభయాత్ర, కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో ఉన్నతాధికారులందరూ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ హుజూర్నగర్ పట్టణ కిరాణం మెడికల్ అండ్ ఫాన్సీ ఐరన్ మర్చెస్ అసోసియేషన్ పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి శుభాకాంక్షలు

జన సముద్రం న్యూస్ మార్చి 28 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్



హుజూర్నగర్ పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తక సంఘంలో శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఘనంగా జరిపినారు ఈ సందర్భంగా హుజూర్నగర్ పట్టణ ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అందరికీ శు భాకాంక్షలు తెలిపినారు ఈ పర్వదినం సందర్భంగా పట్టణ సంఘం వారు మాట్లాడుతూ శ్రీరామనవమి ప్రతి ఇంట్లో ఆనందం శాంతి ఐక్యతను నింపాలని కోరినారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సమాజంలో శాంతిభద్రతలను నెలకొనాలని కోరినారు శ్రీరాముడు ఆచరించిన సత్యం ధర్మం న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో అనుసరించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ అధ్యక్షుడు నీరుమళ్ళ వెంకట నరసింహారావు గౌరవ అధ్యక్షులు ఉప్పల రమేష్ బాబు కోశాధికారి వెచ్చ రాధాకృష్ణ కన్వీనర్ బొడ్డు శివ బ్రహ్మం కట్టమూరి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సన్నిధి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బొడ్డు రమేష్ బాబు నారాయణ శ్రీకాంత్ చెనగపల్లి వెంకటేశ్వర్లు ఉప్పల రఘురాం మేనేని రామారావు బోనాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శిలు నీరుమళ్ళ నాగేశ్వరరావు దొరబాబు పూజ స్టోర్స్ నూకల శివరామమూర్తి నెమ్మది అంజిబాబు కందిబండ నరసింహారావు మేళ్లచెరువు సుధాకర్ ముఖ్య సలహాదారులు భూపతి గౌరీ శంకర్ అప్పల సుబ్బారావు బోనాల కృష్ణారావు ఉప్పల సత్యనారాయణ చిల్లంచర్ల ఆనంద్ కుమార్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు

## ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్ర నుండి తెలంగాణ ప్రాంతంలో తక్షణమే కలపాలి అని వినతి .

**•భద్రాచలం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం .**
**•వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారిని వెంటనే పునర్నించాలి.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య .

భద్రాచలంలో ప్రభుత్వం అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియచేదం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం పరిసర 5 గ్రామపంచాయతీలను ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతానికి కలుపుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనివల్ల ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే అవకాశం ఉందని వివరించడం జరిగింది. అలాగే, అంతర్గత మౌలిక సదుపాయాల అభివృద్ధి భాగంగా భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న రహదారిని వెంటనే పునర్నిర్మాణం చేయాలని కోరడం జరిగింది. ఇదే సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులపై కూడా సవివరంగా చర్చించడం జరిగింది.

## ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ లో ఘనంగా జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవం

జనసముద్రం న్యూస్, కారంపూడి, మార్చి 27;



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం కమిటీ వాళ్ళ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో క దంపతులు కటికల బాలకృష్ణ ధర్మ పత్రి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుమెట్‌లో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం!

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 27**

నేరేడుమెట్‌లోని చారిత్రాత్మక శ్రీరామ మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక శోభతో, అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామ మందిర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకను చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.వైభవంగా పట్టువస్త్రాల సమర్పణఈ వేడుకలో భాగంగా నేరేడుమెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ దేవాలయం నుండి స్వామివార్లకు పట్టు వస్త్రాలు మరియు ఒడిబియ్యం సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంగళవాయిద్యాలు, భజనల నడుమ ఊరేగింపుగా వచ్చి వీటిని అందజేశారు.పాల్గొన్న ప్రముఖులు ఈ





కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయం కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు ?చైర్మన్ జి.ఎం. రమేష్‌ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజుముఖ్య సభ్యులు ఏ. రాజు, బియ్యం రాజారామ్, గంగాధరి కృష్ణ, ఏ.ఎస్. లక్ష్మణరావు, ఈ. గణేష్, జంగిలి శివకుమార్.మహిళా ప్రతినిధులు సువర్ణ లక్ష్మి, మహేశ్వరి, మీనా కుమారి, స్నేహ తదితరులు.?ఘనసత్కారం – అన్నదానం ?పట్టువస్త్రాలు సమర్పించిన చైర్మన్ రమేష్ తో పాటు కమిటీ సభ్యులందరినీ శ్రీరామ మందిర్ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. "జై శ్రీరామ్" నినాదాలతో నేరేడుమెట్ పరిసర ప్రాంతాలన్నీ మారుమోగిపోయాయి. కళ్యాణం అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కుటుంబ సమేతంగా హాజరు అయిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28**

కూకట్‌పల్లి రామాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతి సమేతంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు మరియు పట్టువస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో వారి కుమారుడు సందీప్ కుమార్తె శ్రీలత , మనవరాలు ఐరా అల్లుడు కోడలుసహా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు.

ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది.



హారతులు, పూజలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.

# గడికోటలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

- **పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు..**

**మహేశ్వరం, మార్చి 27, జనసముద్రం న్యూస్:**

మహేశ్వరం లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత ఘనంగా కన్నుల పండువగా నిర్వహించారు. దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులలో ఊరేగించి కళ్యాణాన్ని జరిపించారు. శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షించడానికి మహేశ్వరం మండల కేంద్రానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అనంతరం భక్తులకు



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, నాయకులు కూన యాదయ్య, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, కాకి ఈశ్వర్



ముదిరాజ్, శివమూర్తి, పోల్కం బాలయ్య, దోమ శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, తిరుపతయ్య, వీరి బాబు, కాడ మోని ప్రభాకర్, దుద్దు కృష్ణ యాదవ్ మహేశ్వరం గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్





**సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (మార్చి 27)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఆడవాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీరాముడు ఆచరణలో చూపిన ధర్మం, నిజాయితీ, కర్తవ్యనిష్ఠ ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణం శుభసందర్భం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సనాతన సాంప్రదాయాలను పాటిస్తూ, సౌహార్ద వాతావరణంలో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, అందరూ కలిసి ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆమె కోరుకున్నారు.వారి వెంట కౌన్సిలర్ మనపురి పవిత్ర మహేష్, సామల జమున, తోపారపు లావణ్య, దయ్యాల చంద్రకళ శంకర్, రాగుల ప్రదీప్ కుమార్, గుండరపు సాయి కిరణ్, అల్లాల సరిత రమేష్, మాజీ కౌన్సిలర్ వీరబత్తిని పద్మజ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామలయంలో వైభవంగా సీతారాముల కల్యాణం మహోత్సవం

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం.మార్చ్ 27**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సునారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ కోదండరామలయ చైర్మన్ సైపా సురేష్ మరియు కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల 45 అభిజిత్ ముహూర్తంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వేద మంత్రోచ్చరణలు నడుమ శ్రీ సీతారాముల దివ్య కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించగా గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సైప సురేష్. వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్. గ్రంథాలయ చైర్మన్ పల్లె



సురేష్. కార్యనిర్వాహక అధ్యక్షులు దుర్గం వేణు. దుర్గం కృష్ణ గొగ్గల దిలీప్ గుగ్గల భద్రయ్య పవన్ కళ్యాణ్ గిరి గాని రవి అలాగే గ్రామ పెద్దలు మేడ సమ్మయ్య గొగ్గల లక్ష్మయ్య సమ్మయ్య పెంటయ్య సాగర్ శ్రీను ప్రతాపని సంతోష్ ప్రభాకర్ అశోక్ .దారా మహేందర్ తదితరులు పాల్గొన్నారు. గంగారం గ్రామంలోని జజ్జరి వారి గుంపులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా గ్రామ సర్పంచ్ జజ్జిరి రాము ఉపసర్పంచ్ చింత వినోద్ కుమార్ వార్డు సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం ఉదయం 11:30 నిమిషములకు తలంబ్రాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జజ్జరి ముత్తయ్య సిద్ధమైన సమ్మయ్య చింత రవి భూమయ్య రవి కృష్ణ జజ్జరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగారంలోని బూర్క వారి గుంపులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్క శ్రీరాములు పర్చక వీరస్వామి జోగ నారాయణ మేద రాంబాబు బుర్కా యాదగిరి తదితరులు పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం

**జనసముద్రంన్యూస్, మార్చి 27;**

యువగళం పాదయాత్రలో వడ్డెర్లకు మైనింగ్లో 15% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చి వడ్డెర్లను కార్మికులుగా కాక యజమానులు గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, యువగళం అధినేత నారా లోకేష్ క్యాబినెట్లో తీర్మానించిన శుభసందర్భంగా వారి చిత్రపటాలకి బీసీ మంత్రి సవితమ్మ కార్యాలయంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.సవితమ్మ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల



పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డి పల్లెలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సకల జనుల సంరక్షణే శ్రీరామనవమి**

**భక్తులను అలరించిన చెక్క భజన కార్యక్రమం**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 27**

లక్కిరెడ్డిపల్లి పట్టణం నందు రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఘనంగా నిర్వహించారు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి నుండి పల్లకిలో సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి సమేత ఉత్సవ విగ్రహాలకు భక్తాదులందరూ పూజలు నిర్వహించారు ప్రతి ఇంటి నుంచి పూలు



పండ్లు నారికేళం సమర్పించి భక్తిని చాటుకున్నారు రాముల వారి పాటలను బూడిది గుంటపల్లి ఆదన్న చెక్క భజన బృందం వారిచే పాటలకచేరి నిర్వహించారు ఈ కార్యక్రమం భక్తాతులను ప్రజలను అలరించింది ఈ కార్యక్రమాన్ని సూర్యుడు నాయక్, బండపల్లి శ్రీనివాసులు తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య నల్లబెల్లి శ్రీను, శ్రీనివాసులు మెడికల్ స్టోర్, గంగిశెట్టి, వేల్పుల సుధాకర్, సేవకులు, రాములవారి



భక్తులు తదితరులు నిర్వహించారు

# సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాల సమర్పించిన మంత్రి మండిపల్లి దంపతులు



**నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలులిమంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చ్ 27**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఢ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దంపతులు ఆయన కుటుంబ సభ్యులు

మంత్రి మాట్లాడుతూ ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతమని నా కుటుంబంతో ఇలా దేవుని సన్నిధానంలో గడపడం ఆనందదాయకమని. రాములవారు నా నియోజకవర్గ ప్రజలను రాష్ట్ర ప్రజలందరినీ సుభిక్షంగా చూడాలని కోరుకుంటున్నానని తెలిపాడు ఈ సందర్భంగా శ్రీ



సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి కుటుంబ సభ్యులు, అందరూ పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు..

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ మార్చ్ 27**

శుక్రవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజల



సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ



సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రి ని సత్కరించినారు...

## హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రిగారికి స్వాగతం పలికిన మంత్రులు అధికారులు





**జనసముద్రం న్యూస్ మార్చి 27**
**రామావఝుల బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు పశు సంవర్ధక మరియు యువజనుల శాఖ మాత్యులు వాకాటి శ్రీహరి సారపాక లోని బిపిఎల్ హెలిపాడ్ లో ఉదయం10:42 గంటలకు విచ్చేశారు. రాజ్యసభ సభ్యుడు వేమ్. నరేందర్ రెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో పాటు ఇతర అధికారులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. 10:50 నిమిషాలకు భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మండపానికి బయలుదేరారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం...

**- సీతారాముల కళ్యాణం యొక్క ప్రాశస్త్యం గురించి వివరించిన... ఏలూరు జిల్లా బిజెపి ధార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు**



**కుక్కునూరు ది 27 మార్చి 2026,**
**జన సముద్రం ప్రతినిధి మణికంఠ**

శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవతామూర్తుల కళ్యాణం అనేది లోక కళ్యాణం కోసం నిర్వహించే లోకంలో ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ గ్రామాన ఉన్న రామాలయాలలో ఈ కళ్యాణం చేయటం జరుగుతుందని తెలియజేశారు. పూర్వం నుండి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అయిన తరువాత వారి తలంబ్రాలు అయిన తర్వాత మానవులు కళ్యాణం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.
సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం అయిన తరువాతనే మానవుల కళ్యాణం జరుగుతుందని ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని ఆ విధంగా చేసుకోవడం అన్ని విధాల శుభదాయకమని లక్ష్మణాచార్యులు తెలియజేశారు.
ఈ కళ్యాణ క్రతువుని పీటల మీద కూర్చొని దేవులవారి కల్యాణాన్ని చేయించినటువంటి దాతలకు తిలకించిన భక్తులకు సీతా రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు.

## తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాషాయ ధ్వజాలు బెల్లం పంపిణీ కార్యక్రమం..





**కుక్కునూరు మార్చి 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

ఏలూరులో గల తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీతారామాంజనేయ చౌదరి గారి ద్వారా కుక్కునూరు మండలం లో కల పలు రామాలయాలకు కాషాయ ధ్వజాలు పానకం తయారీకి బెల్లం పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా హరిజన గిరిజన ప్రాంతాలలో ఉన్న రామాలయాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తపన ఫౌండేషన్ వాలంటీర్లచే ప్రతి గ్రామంలో కూడా ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరగాలనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ ప్రతినిధులు తెలియజేశారు.

## కుక్కునూరు మండలంలో ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలు..

**కుక్కునూరు 27 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**



కుక్కునూరు మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న రామాలయాలలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాలను తిలకించినారు. అనంతరం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ప్రతి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీలుఈ అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇంటింటికి కాషాయ ధ్వజాలను కట్టి భట్టి ప్రపోతులతో పూజలు చేసి పానకాలను తయారుచేసి ప్రజలందరికీ పంచిపెట్టడం జరిగింది.

## మదనపల్లె సబ్ రిజిస్టర్ ను బ్లాక్ మెయిల్ చేసిన విలేకరి అరెస్ట్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 మార్చి :-**

మదనపల్లె సబ్ రిజిస్టర్ గురుస్వామిని డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం వన్ టౌన్ సీఐ రాజారెడ్డి మీడియాకు తెలిపిన వివరాలు.. చిత్తూరులో చెందిన రిపోర్టర్ బూరగన్ దొరస్వామి (45) మదనపల్లి రిటైర్డ్ సబ్ రిజిస్టర్ కోదండరాం ఇద్దరూ కలసి కొంత కాలంగా 50లక్షలు ఇవ్వాలని మదనపల్లి ప్రస్తుత సబ్ రిజిస్టర్ గురుస్వామిని బ్లాక్ మెయిల్ చేస్తుండగా అతని ఫిర్యాదుతో కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామన్నారు.

## పాలిసెట్‌కు ఉచిత శిక్షణ: ప్రిన్సిపల్




**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 27 మార్చి :**

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్-2026 పరీక్షకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.
పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 2 నుంచి 23వరకు శిక్షణ నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధించే ఈ తరగతులు విద్యార్థులకు ఉపయోగకరమని చెప్పారు. ఏప్రిల్ 25న నిర్వహించే పాలిసెట్ పరీక్షకు సిద్ధమయ్యేలా మార్గ నిర్దేశం చేస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 2 నుంచి 4 వరకు కళాశాలకు నేరుగా వచ్చి నమోదు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9912342073 కి సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఇన్‌స్టా ప్రేమ విషాదాంతం.. కన్నబిడ్డలను కాదని, కట్టుకున్నోడిని వదిలి.. ప్రేమికుడితో కలిసి కాలువలో దూకిన మహిళ!

**ఉంగుటూరు మార్చి 27 జనసముద్రం ప్రతినిధి:**

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం యర్రమళ్ల గ్రామానికి చెందిన చిన మావుళ్లయ్య (25) స్థానికంగా చేపల ప్యాకింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి కొన్ని నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో శ్రీకాకుళం జిల్లా సింగుపురం గ్రామానికి చెందిన ఇర్రి రమ (34)తో పరిచయం ఏర్పడింది. అప్పటికే రమకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాధారణ పరిచయంతో మొదలైన వీరి స్నేహం, కొద్ది రోజులకే ప్రేమగా మారింది. ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంతగా మానసికంగా దగ్గరయ్యారు.

**రహస్య వివాహం.. కుటుంబంలో రచ్చ**

తమ ప్రేమను పెద్దలు అంగీకరించరని భావించిన మావుళ్లయ్య, రమ ఇటీవల రహస్యంగా వివాహం చేసుకున్నారు. అనంతరం యర్రమళ్ల గ్రామంలోనే కాపురం పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న రమ భర్త, ఆమె తల్లిదండ్రులు ఆగ్రహంతో యర్రమళ్లకు చేరుకున్నారు. మావుళ్లయ్య కుటుంబాన్ని తీవ్రంగా నిలదీశారు. తమ కూతురి జీవితాన్ని నాశనం చేశావంటూ మావుళ్లయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రమను బలవంతంగా తమతో పాటు సింగుపురానికి తీసుకెళ్లారు. ఈ పరిణామంతో మావుళ్లయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

**ఆఖరి ఫోన్ కాల్.. ఆపై అఘాయిత్యం**

ఈ నెల 24న రాత్రి మావుళ్లయ్య తన అన్న కుమారుడికి ఫోన్ చేశాడు. "రమ తిరిగి వచ్చేసింది,




ఇద్దరం నాచుగుంట కాలువ గట్టు దగ్గర ఉన్నాం, వెంటనే ఇక్కడికి రా" అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఆందోళనతో అతని అన్న కుమారుడు వెంటనే నాచుగుంట కాలువ వద్దకు చేరుకునేసరికి అక్కడ మావుళ్లయ్య, రమ కనిపించలేదు. వారి చెప్పులు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు మాత్రమే గట్టుపై పడి ఉన్నాయి. దీంతో వారు గోదావరి పశ్చిమ కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని అనుమానించి, వెంటనే చేబ్రోలు పోలీసులకు సమాచారం అందించారు.

**ఒక్కొక్కరిగా ఒడ్డుకు చేరిన మృతదేహాలు**

ఫిర్యాదు అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లతో కలిసి కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం ఉంగుటూరు సమీపంలో మావుళ్లయ్య మృతదేహం లభ్యమైంది. అయితే రమ ఆచూకీ లభించలేదు. ఆమె కూడా ఆత్మహత్య చేసుకుని ఉంటుందన్న బలమైన అనుమానంతో గురువారం ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. వారి గాలింపులో చేబ్రోలు వద్ద కాలువలో రమ మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనతో యర్రమళ్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కళ్లెదుటే పెరిగిన కొడుకు అర్ధాంతరంగా తనువు చాలించడంతో మావుళ్లయ్య తల్లి గుండెలు పగిలేలా రోదిస్తుండటం స్థానికులను కంటతడి పెట్టించింది. మరోవైపు, ఏ పాపం తెలియని ఇద్దరు పసిపిల్లలు తల్లి ప్రేమకు శాశ్వతంగా దూరమయ్యారు. క్షణికావేశంలో తీసుకున్న ఓ అనాలోచిత నిర్ణయం, రెండు కుటుంబాల్లో పూడ్చలేని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.





**- సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని స్వామివారికిపట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణలి**
**- భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం.**
**- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం**
**-శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ**

**జన సముద్రం న్యూస్ మార్చి27రామావఝల**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.
మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.
భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు.
భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు.
అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్



కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఇది ఇలా ఉండగా శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంతవైభవంగా జరుగుతున్నప్పటికీ, సీతారాముల నిజమైన గోత్ర ప్రవరలు వల్లించకపోవడం, ఆదర్శ దంపతులు సీతారాములవివాహ సంబరాలలో పెండ్లి కుమారునిగ భక్తులు తీవ్ర మనోవేదనకు గురైనారు. మరీ ముఖ్యంగా మార్చి 29 వరకు మృతా సౌచం లో ఉన్న ప్రధాన అర్చకు డు సీతారాముల (జగత్ కళ్యాణం) కళ్యాణ ప్రక్రియలో పాల్గొనడంతో లక్షలాదిమందిరామభక్తులు ఆవేదన చెందుతున్నారు.

## గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి.. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ

### అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

**జనసముద్రం న్యూస్ మార్చి 27:**
**రామావఝల. బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**




గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు.
శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధిపనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.
గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.
నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు.
ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**జనసముద్రం న్యూస్, మల్కపేట, 27 మార్చి :-**

మల్కపేట రామాలయంలో కన్నుల విందుగా జరిగిన రాములోరి కళ్యాణం

హాజరైన మాజీ మంత్రివర్యులు ఆలయ వ్యవస్థాపకులు చల్మెడ ఆనందరావు కుటుంబ సభ్యులు

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణం అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం

జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ మార్మోగిన మల్కాపేట రామాలయం

రమణీయం కమనీయం రాములోరి కళ్యాణం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామ హనుమ సమేత రామాలయంలో కోదండ రాముని కళ్యాణం ఎంతో కన్నుల విందుగా శుక్రవారం జరిగింది ఈ కళ్యాణ వేడుకకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు ఆలయ వ్యవస్థాపకులు చల్మెడ ఆనందరావు కుటుంబ సభ్యులు హాజరయ్యారు వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి సతీమణి సునీల దంపతుల సమక్షంలో అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య పునర్వసు నక్షత్రమున శ్రీ రాములోరి కళ్యాణం ఎంతో కన్నుల విందుగా జరిగింది ఈ కళ్యాణ వేడుకకు మారుమూల గ్రామాల నుఉండే కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి వేల సంఖ్యలో అత్యధికంగా భక్తజనం రావడంతో రామాలయమంతా రామనామం జపంతో మార్మోగింది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు మల్కపేట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు కళ్యాణం తిలకించిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొని మదనపల్లెకు చెందిన ద్విచక్రవాహనుడు మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 మార్చి :-**

కోలారు జిల్లా శ్రీనివాసపుర తాలూకా తూపల్లి గ్రామం సమీపంలో ఆగి ఉన్న లారీని మదనపల్లెకు చెందిన షమీర్ (22) ద్విచక్ర వాహనంలో వెళ్తూ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

ఢీకొన్న తీవ్రతకు తీవ్ర గాయాలైన షమీర్ అక్కడికక్కడే బైక్ మీదనే మృతి చెందాడు.

సమాచారం అందుకున్న రాయల్పాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# శ్రీ సీతారామ కళ్యాణ మహోత్స వం

## ముఖ్య అతిథి ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 27**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రైల్వే కోడూరు మండలంలోని బయనపల్లి మరియు అరుంధతి వాడ, ఎర్రమిట్ట ఎస్టీ కాలనీ మరియు ఓబనపల్లి హరిజనవాడ, ఓబనపల్లి , మంగంపేట, ఏ పీ ఎం డి సి, అయ్యప్ప రెడ్డిపల్లి, నాగవరం, వెంకటరాజు పల్లి, పెనగలూరు, చిట్వేల్ , నేతి వారి పల్లి, జెట్టి వారి పల్లి, అలాగే పుల్లంపేట మండలంలోని పలు గ్రామాలు, పెనగలూరు మండలంలోని పలు గ్రామాలు, చిట్వేలు మండలంలోని పలు గ్రామాలు, కోడూరు మండలంలోని పలు గ్రామాలు ఓబులవారిపల్లి మండలంలోని పలు గ్రామాలు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముక్కా రూపానంద రెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ముక్కారూపానంద రెడ్డి వారిని సన్మానించి తీర్థ ప్రసాదం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమాల్లో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దానకొండలో ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి సన్మానం

**దానకొండ మార్చి 27 (జన సముద్రం న్యూస్)**

ప్రకాశం జిల్లా దానకొండ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసంఘటిత కార్మిక ఉద్యోగ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రత్యేకంగా ఆహ్వానించి, దృశలువతో సన్మానించారు.

కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, జిల్లా నాయకులు బొడ్డు సతీష్, దానకొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పుకార్లను నమ్మవద్దు.. పెట్రోల్ నిల్వలు నిండుగా ఉన్నాయి: ఎస్సై పవన్ కుమార్




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 27,**

పెట్రోల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని పోలవరం మండల సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడా కొరత లేదు. కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా ఇంధనాన్ని నిల్వ చేసినట్లు తెలిసినా లేదా కృత్రిమ కొరత 944079664.. 9440796663 నంబర్కు సమాచారం అందించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, వాస్తవాలను మాత్రమే ఇతరులకు చేరవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మందుకు డబ్బు ఇవ్వలేదని తండ్రిపై కొడుకు దాడి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 మార్చి :-**

మందుకు డబ్బులు ఇవ్వలేదని తండ్రి పై కొడుకు కిరాతకంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటన శుక్రవారం కురబలకోట మండలం చెన్నమరిలో జరిగింది. తన కుమారుడు ముందుకు బానిసై తాగి వచ్చి ప్రతిసారి అనుచితంగా ప్రవర్తించేవాడని తండ్రి ఎస్ వెంకటరమణ (50) ఆవేదన వ్యక్తం చేశాడు. శ్రీరామనవమి రోజు కూడా మందుకు డబ్బు ఇవ్వలేదని కర్రలతో తనపై దాడి చేశాడని తెలిపాడు. స్థానికులు వెంకటరమణను జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# ఎమ్మెల్యే అశోక్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి:భారత్ ఆదివాసీ పార్టీ

**జిల్లా ఇంచార్జి ,అల్లూరి జిల్లా పాడేరు :**
**జనసముద్రం న్యూస్ మా ర్చి తేది27,**

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందలం అశోక్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు. బెంతి ఒరియా కులాన్ని గిరిజన జాబితాలో కలుపొద్దని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందలం ఆశోక్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆదివాసీ నాయకులుహుందాగా, మర్యాద గా మాట్లాడుతున్నా సమయంలో ఒక ఆదివాసీ యువకుడిపై వ్రాయలేని భాషను ఉపయోగిస్తూ,ఆఫ్ నాలెడ్జ్ పీపుల్, బాస్టర్డ్ అంటూ ఎమ్మెల్యే అశోక్ తిట్టడం బాధాకరం.అదే భాషను లేదా అంతేకంటే ఎక్కువ కూడా ఆదివాసీలు ఉపయోగించగలరు,కానీ ఆదివాసీలు సభ్యతతో మెలిగారు.అదే భాషను ఆదివాసీలు ఉపయోగించి ఉంటే ఆ ఎమ్మెల్యే మొఖం ఎక్కడ పెట్టుకొనేవాడని, ఆదివాసీలపై దళితులపై సామాన్యంగా కన్నెర్రజేసిన, కోపంతో చూసిన,తిట్టిన, కొట్టిన,పరుష పదజాలం ఉపయోగించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టవచ్చు.ఈ ఎమ్మెల్యేపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ సుమోటాగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టి కఠినంగా శిక్షించాలని, క్రమశిక్షణకు మారుపేరు అని చెప్పుకొనే చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే అశోక్ ను తెలుగుదేశంపార్టీ నుండి సస్పెండ్ చేయాలని, పార్టీలకుఅతీతంగా ఆదివాసీ రాజకీయ నాయకులు, ఆదివాసీ సంఘాలు స్పందించాలని ఆయన కోరారు.



# ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## రాములోరి దర్శనానికి పోటెత్తిన భక్తులు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులుపోటెత్తారు శ్రీరామ నినాదంతో రామాలయం మార్మోగింది. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించారు.

ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాదిసకలదేవతలను,నవగ్రహాలను,అష్టదిక్పాల కులనుబ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు.

ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ఎ. ప్రశాంతి, ఎ. శివప్రసాద్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలు

- ఆత్కూరు, దావాజీగూడెం, ఎనికేపాడు గ్రామాల్లో సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు
- నాడు 1918లో చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ కాపాడిన ఆలయ ఆస్తిని, నేడు మళ్ళీ అదే వంశానికి చెందిన యార్లగడ్డ వెంకట్రావు కాపాడటం విశేషం
- దేవుడి ఆస్తిని తిరిగి దేవుడికే దక్కేలా చేయడం ఎంతో తృప్తినిచ్చిందని పేర్కొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- దేవుడి భూములను కాజేయాలని చూస్తే ఎవరైనా తలవంచాల్సిందేనని, పాలకులు ధర్మబద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచన





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ రాముని ఆశీస్సులు ఉండాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. నియోజకవర్గవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఉంగుటూరు మండలం ఆత్కూరు, గన్నవరం మండలం దావాజీగూడెం, విజయవాడ రూరల్ ఎనికేపాడు గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ వేడుకల సందర్భంగా దావాజీగూడెంలోని గొంది బాబయ్య చారిటబుల్ ట్రస్ట్ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం కు చెందిన భూముల వివాదం ఎట్టకేలకు సానుకూలంగాపరిష్కారమైందనిఆలయనిర్వాహకులు , అర్చకులు యార్లగడ్డకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 130 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ దేవస్థానం భూపోరాటంలో, నాడు 1918లో చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ జోక్యం చేసుకుని ఈ ఆస్తిని కాపాడగా, నేడు మళ్లీ అదే వంశానికి చెందిన యార్లగడ్డ వెంకట్రావు ఆ ఆస్తిని కాపాడారని తెలిపారు.

గన్నవరం విమానాశ్రయ విస్తరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన ఆలయానికి చెందిన 4 ఎకరాల 32 సెంట్ల భూమిని గతంలో 22A నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ట్రస్టుకు అన్యాయం జరిగిందని వాపోయారు. దీనిపై ప్రస్తుత ఎమ్మెల్యే అసెంబ్లీలో గళమెత్తడంతోప్రభుత్వం స్పందించి, అమరావతిలోని వెలగపూడిలో సుమారు 4,330 గజాల నివాస స్థలం,1,950గజాల వాణిజ్య స్థలం కేటాయించారని చెప్పారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ప్రస్తుత విలువ సుమారు 19 కోట్ల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ దావాజీగూడెం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ భూములను కాపాడి, దేవుడి ఆస్తిని తిరిగి దేవుడికే దక్కేలా చేయడంపై తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆయన, గతంలో చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ స్వయంగా చొరవ తీసుకుని ఈ ఆలయ భూములను దేవుడికి ఇప్పించారని, అయితే గత పదేళ్లలో కొందరు పాలకులు ఆ పవిత్రమైన భూములను కూడా కాజేయాలని చూడటం అత్యంత విచారకరమని అన్నారు.

దేవుడితో పెట్టుకుంటే ఎవరైనా తలవంచాల్సిందేనని, మనుషులుమనుషుల్లా ప్రవర్తించాలని సూచించారు. “రామచంద్రమూర్తి ఆస్తిని ఆ స్వామివారే కాపాడుకున్నారని పేర్కొంటూ, ప్రజలందరికీ మంచి జరగాలని, స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

ఆలయ పూజారి రాజశేఖర్ మొక్కు మేరకు తాను ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నానని, దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని ఎమ్మెల్యే వివరించారు.

# క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీ రాముడు.

## నేత్రపర్వంగా సీతారాముల కల్యాణం.



శ్రీవారి కల్యాణంతో పాటు సీతారాముల కల్యాణం.



క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీ రాముడు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 27 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీత లక్ష్మణ ఆంజనేయ సమేత రామయ్యను శుక్రవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. తొలత ఆలయ ఆవరణలో తిరుచ్చి వాహనంపై ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది.

భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించారు. నిత్యార్జిత కల్యాణం మండపంలో శ్రీ స్వామి వారి కల్యాణంతో పాటు సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

# భగత్ సింగ్ స్ఫూర్తి సామ్రాజ్యవాదానికి ఎంతో ఆదర్శం.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపు.



**దొనకొండ మార్చి 27 జన సముద్రం :**

భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా పోరాడుదాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ్ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఎం దొనకొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 95 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదం

భారతదేశాన్ని వలసగా మార్చుకొని సుమారు 200 ఏళ్ళు ప్రకృతి వనరులు ప్రజాసంపదను ఇష్టారి తన కొల్లగొట్టుకు పోయిందని అన్నారు. ఈ సుదీర్ఘ వ్యవస్థకు వ్యతిరేకంగా జాతీయ కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలు నచ్చక భగత్ సింగ్ లాంటి యువ కిశోరాలు విప్లవ మార్గం ఎంచుకున్నారని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వలస ప్రజల జీవితాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు. మార్కాపురం దగ్గర గురువారం జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనం విషాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరుపల్లి అంజయ్య కర్ణ హనుమయ్య కే కృష్ణ కురవాటిరామయ్య పి నతాను అంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించిన - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## కుటుంబ సమేతంగా రామయ్యను దర్శించుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**

శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో మన ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,రైతులు పంటలు బాగా పండించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు.

శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ శ్రీరామరావమి పురస్కరించుకొని సతీ సమేతంగా ఒంటిమిట్ట రామయ్యకు చమర్తి జగన్ మోహన్ రాజు సాంప్రదాయపద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించారు.

ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబురాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలోనడిపిస్తున్నారని, కళ్యాణానికి ముఖ్యమంత్రి వస్తున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.



అంతకుముందు ఆలయ వేద పండితులు వేదమంత్రాల మధ్య ఆలయ మర్యాదలతో చమర్తి జగన్ మోహన్ రాజు కు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల



నరసింహారెడ్డి, జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఆలూరు వెంకటసుబ్బయ్య, ఎలక్ట్రికల్ స్పెషల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ,బొబ్బిలి రాయుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య ఎంపీటీసీ సుంకేసుల భాష మీనుగ రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తూర్పు యడవల్లిలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం.

## పరవశించిన భక్తజనం.



**జనసముద్రం న్యూస్ ,మార్చి 27**
**ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి దత్తత దేవాలయమైన రెండవ భద్రాచలంగా పిలవబడే తూర్పు యడవల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో వసంత నవరాత్రోత్సవ ప్రయుక్త శ్రీరామనవమి ఉత్సవాలు ఎంతో ఘనంగా



సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు.

జరుగుతున్నాయి. అందులో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగింది. ముందుగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.ఆలయ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామి ,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి అలంకరించారు.

వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది.సుముహూర్తం సమయంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం ధరింపజేసి ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు.

అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. దేవస్థానం తరుపున ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుక అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, స్వామివారి అన్న ప్రసాదాన్ని అందించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

అనంతరం సాయంత్రం గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

**నేడు శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం..**

# వడ్డెర్లకు మైనింగ్ లీజులు... మరో యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 27**

రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని నేడు ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

గతంలో లోకేశ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పలుచోట్ల వడ్డెర సామాజికవర్గానికి చెందిన సోదరులు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కులవృత్తి అయిన రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకుని జీవించేందుకు ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని విన్నవించారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం, ఇటీవలి కేబినెట్ సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ అంశాన్ని ప్రతిపాదనగా తీసుకువచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనపై నేడు సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, విధివిధానాలతో త్వరలోనే ప్రభుత్వం అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేయనుంది.

యువగళం పాదయాత్రలో ప్రతిరోజూ వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను లోకేశ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, పాదయాత్రలో వివిధ సామాజికవర్గాలకుఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామబినవమిబిశుభాకాంక్షలు తెలిపిన

## చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్.

**జనసముద్రం న్యూస్ మార్చి27: చింతలపూడి ప్రతినిధి**

ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్నే త్యాగం చేసిన మహోపకారి,మహోన్నతప్రజా పాలకుడు శ్రీరాముడు లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది... భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు

శ్రీరాముని ఆశీస్సులతో నియోజవర్గంలో అభివృద్ధి సంక్షేమం కలగలసి ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తన స్వగ్రామమైన ధర్మాజీగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు

కోదండరామాలయంనకుపట్టు వస్త్రాలు సమర్పించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమర్పించారు....

శ్రీరామనవమి కల్యాణ మహోత్సవం సందర్భంగా



ధర్మాజీగూడెం గ్రామంలో హైస్కూల్ రోడ్డులో శ్రీ సీతారామాంజనేయ ఆలయం, తూర్పువీధిలో సీతారామాలయం, పడమట వీధిలో కోదండ సీతారామాలయం,కాటమరెడ్డిపల్లిలోరామాలయంల ను చింతలపూడి శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు.

వేడుకలను జరుపుకుంటాం. శ్రీరాముడు అంటేనే



ప్రజారంజక పాలన. అలాంటి రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. శ్రీరామచంద్రమూర్తి సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శ జీవితం గడపాలని, మీకు, మీ కుటుంబానికి ఆ శ్రీరాముడి కృపాకటాక్షం ఉండాలని తెలియజేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎం ఎన్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవ్య హెల్త్ సర్వీసెస్ వారి క్రికెట్ టోర్నమెంట్ ను

## ప్రారంభించిన టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 27**

శుక్రవారం రోజు సాయంత్రం పట్టణంలోనే సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన భవ్య హెల్త్ సర్వీసెస్ వారి 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఉద్యోగస్తుల ఆహ్వానం మేరకు శ్రీ మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు టిడిపి యువ



నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి...



ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లకు,ప్లేయర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 27,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నాయక్ దంపతులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి ఆచరణ, ధర్మపాలన ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు, ప్రజలు అందరూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు, శ్రీరామనవమి పర్వదినం సమాజంలో సత్యం, న్యాయం, ధర్మం నిలవడానికి మార్గదర్శకమని తెలిపారు, యువత శ్రీరాముడి స్పూర్తితో మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.

ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆశీర్వదించారు, పోలవరం ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ఈ శుభదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలను నింపాలని కోరుకున్నారు, శ్రీరాముని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



# పసుపు పండుగకు శ్రేణులు సిద్ధం కావాలి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 27**

ఈ నెల 29 న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పసుపు శ్రేణులు పండుగలా వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్నీ మండల కేంద్రాలు, గ్రామాలు, పట్టణ వార్డుల నందు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. అలానే పార్టీ దిమ్మెలకు రంగులు వేయించి, జెండా ఆవిష్కరించాలని చెప్పారు. వేడుకల్లో చురుకుగా పాల్గొని, విజయవంతం చేయాలని కేడర్ కు ఆయన స్పష్టం చేశారు.

# ధర్మసంస్థాపనకు శ్రీరాముడు మార్గం ఆదర్శనీయం.!

## సీతారాముల కళ్యాణంలో జూలకంటి దంపతులు..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 27**

ప్రజలకు మంచి పాలన అందించి, ధర్మసంస్థాపనకు శ్రీరామచంద్రమూర్తిఅనుసరించినమార్గంఆదర్శనీయమని మాచర్ల శాసనస సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉపోద్ఘాటించారు.

శుక్రవారం స్థానిక రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వార్లకు ఎమ్మెల్యే జూలకంటి, ఆయన సతీమణి శోభారాణి లు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

అనంతరం వేదపండితులు వేదమంత్రాలు సాక్షిగా, పుర ప్రజల సమక్షంలో స్వామి వారి కళ్యాణాన్ని ఎమ్మెల్యే దంపతులు కమనీయంగా జరిపించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ రాములవారి కల్యాణానికి తలంబ్రాల తయారీ ప్రారంభం

## రాములవారి సేవలో శ్రీవారి సేవకులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో శుక్రవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను టీటీడీ శాస్త్రోక్తంగా ప్రారంభించింది.

శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారు.

శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు మార్చి 25న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నారు.

తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి 1.60 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు.

కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు దాదాపు 600 మంది శ్రీవారి సేవకులు తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణ కు హాజరైన చమర్తి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**

ఒంటిమిట్ట కోదండ రామాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన ధ్వజారోహణ కార్యక్రమానికి రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి



ముద్దుకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి ఆలూరు వెంకటసుబ్బయ్య కాంట్రాక్టర్ ఎస్వి రమణ బొబ్బిలి రాయుడు తదితరులు పాల్గొన్నారు

# చింతలపూడి సర్కిల్ పరిధిలో పోలీసుల కోడిపందాలు, పేకాట శిబిరాల పై దాడులు





**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి27**
జిల్లాలో జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక లాపాలకు తావు లేకుండా పోలీసులు దాడులు నిర్వహించినారు.
చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో, వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది తో కలిసి నిర్వహించిన ఆకస్మిక దాడులలో భారీగా జూదరు లను అదుపులోకి తీసుకోవ డంతో పాటు నగదు మరియు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
పోలీస్ అధికా రులకు రాబడిన సమాచారం మేరకు చింతలపూడి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహిం చిన ఈ దాడులలో
కోడిపందాలు మరియు పేకాట ఆడుతున్న 32 మంది నిందితులను పోలీసు లు అరెస్ట్ చేశారు.
నిందితుల వద్ద నుండి మొత్తం రూ. 30,180/- నగదును స్వాధీనం చేసుకు న్నారు.
జూద శిబిరాల వద్ద నిలిపి ఉంచిన 20 మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు.
పందాలకు సిద్ధం చేసిన 14 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.
ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామా ల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, యువతను పెడదారి పట్టించే జూదం, కోడిపందాల వంటి అసాంఘిక కార్యక లాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.
ఎవరైనా ఇలాంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడితే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.
గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 112 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# దొనకొండ లో ఉచిత మెగా వైద్య శిబిరం

## రిబ్బన్ కత్తిరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నియోజకవర్గ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి.

**దొనకొండ మార్చి 27 జన సముద్రం :**
దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర కేకేసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి సారథ్యంలో మార్కాపురం కందుల ఓబుల్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో దొనకొండ మండల కేంద్రంలోని రైల్వే కమ్యూనిటీ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా నేడు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సేవభావంతో సామన్న ప్రజానీకానికి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయం కల్పించాలని లక్ష్యంతో ఈ ఉచితం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. భవిష్యత్తులో



జిల్లాలో అన్ని మండలాల్లో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని వారు తెలిపారు. మార్కాపురం వైద్యులు డాక్టర్ ప్రవం తేజ తనుజ అలెగ్జాండర్ వైద్య సిబ్బంది లావణ్య వెలుగొండ రావు మహిమ కుమార్ ఎలక్షన్ బాబు దివ్య హాస్పిటల్ పిఆర్ఓ అలెగ్జాండర్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా దాదాపు 232 మంది పైగా రోగులకు మందులు పంపిణీ చేశారు మన్నించి ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు చేసినటువంటి హాస్పటల్ సిబ్బందిని ఘనంగా చాలు వాళ్ళతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్త గత ఎన్నికల చైర్మన్ బోర్డ్ సతీష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ సైదా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని దర్శి నియోజకవర్గ కేకేసి చైర్మన్ జయరాం షేక్ గఫూర్ నాగేశ్వరరావు దొనకొండ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వొస్తున్నందుకు నవ్వాలో,వైజాగ్ స్టీల్ ప్లాంట్ నీ తుంగలో తోకుతున్నందుకు ఏడ్వాలో తెలియనీ పరిస్థితి

## ఉమ్మడి విశాఖ జిల్లాలో వింత పరిస్థితి

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, మార్చి 28,**
ఉమ్మడి విశాఖ జిల్లాలో నక్కపల్లి ప్రాంతంలో ఇటీవల అర్సెలర్ మిట్టల్ స్టీల్ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి కుమారస్వామి, అర్సెలర్ మిట్టల్ అధినేత లక్ష్మీ నివాస్ మిట్టల్ పాల్గొన్నారు,, ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాట్ నీ 70,000కోట్లతో నిర్మిస్తున్నామని ఇది ఒక పెద్ద ప్రాజెక్ట్ అని దీని నిర్మాణం పూర్తయితే సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుంది అని చెప్పారు,,అర్సెసెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మానము ముసుగులో ఇంతకన్నా భారీ ప్రాజెక్ట్ అయినా ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తుంగలో తొక్కుతున్నారు అని పలువురు కార్మిక నాయకులు ఉద్యోగులు ప్రజలు ఆరోపిస్తున్నారు,
,వైజాగ్ స్టీల్ ప్లాంట్ నీ 32మంది అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా, 45మంది సీపీఐ సీపీఎం పార్టీలశాసనసభ్యులపదవులకురాజినామాలఫలితంగా,పార్లమెంట్ లో తెన్నేటి విశ్వనాదం పోరాటం ఫలితంగా,అమృత రావు నిరాహార దీక్షలు




ఫలితంగా,విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం తో , 1969,1971,సంవత్సరాల్లో స్టీల్ ప్లాంట్ను సాధించుకోవడం జరిగిందని అలాంటి ఘనా చరిత్ర ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఈనాడు నూతన స్టీల్ ప్లాంట్ నిర్మాణం ముసుగులో తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతుందని కొందరు తమ యొక్క అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఒక పక్క వైజాగ్ స్టీల్ ప్లాంట్ నీ పరిరక్షించి , ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపడితే అంతకన్నా ప్రజలకు మేలు చేసే కార్యక్రమం మరొకటి ఉండదు అనే అభిప్రాయాన్నీ కొందరు యువకులు వ్యక్తం చేస్తున్నారు,,గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను అడ్డుకోవడం జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు,, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో నే ఒక పక్క వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను అడ్డుకుంటూనే అర్సెల్లర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు అని చెబుతున్నారు,,కానీ ఈనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎలాంటి భరోసాను కల్పించడం లేదని కేవలం అరసెల్లార్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం తో ఏవో ఉపాధి అవకాశాలు లభిస్తాయి అనే అపోహలు కల్పిస్తున్నారని ఇది నిజంగా తల్లిని చంపి పిల్లను తీసే చందంగా ఉందని గాజువాక ప్రాంతానికి చెందిన ఒక కాంట్రాక్ట్ కార్మికుడు చెప్పారు,, ఇప్పటికైన కేంద్రంలోని రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఒక పక్క పరిరక్షిస్తూనే మరొక పక్క అరెస్లర్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ఉమ్మడి విశాఖ జిల్లాలోని రాష్ట్రంలోని దేశంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను వైజాగ్ స్టీల్ ప్లాంట్ లోని అర్సెల్లర మిట్టల్ స్టీల్ ప్లాంట్ లోని ఉపాధి అవకాశాలను కల్పించేవిద్ధంగా తగిన చర్యలు తీసుకుంటారని తమంత ఆశిస్తున్నాం అని చెబుతున్నారు,,

# టిటిడి చైర్మన్ లలో బిఆర్ నాయుడు బహుబేష్.. రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**
శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఒంటిమిట్టలో నిర్వహిస్తున్నప్పటి నుండి ఇప్పటివరకు పనిచేసిన అందరి చైర్మన్ లలో బిఆర్ నాయుడు పనితీరు అద్భుతంగా ఉందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య ప్రశంసించారు.
శుక్రవారం సాయంత్రం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మేడా విజయ శేఖర్ రెడ్డి తో కలిసి ఆయన శ్రీ కోదండ రామస్వామి వారిని దర్శించుకున్నారు.
అనంతరం రామాలయం వెలుపల పత్రిక విలేకరులతో మీడియా ప్రతినిధులతో వెంకట నరసింహం మాట్లాడుతూ, ఈ ఏడాది ఒంటిమిట్టలో నిర్వహిస్తున్న శ్రీరాముల వారి బ్రహ్మోత్సవాలు కనివిని ఎరుగన్ రీతిలో నిర్వహిస్తున్నారని అందుకు శ్రీ బిఆర్ నాయుడు క్రియాశీలకంగా పనిచేయడం కారణమని ఉన్నారు. ఇకపోతే ప్రతి ఏడాది శ్రీ



రామాలయానికి సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ముఖ్యమైన పనులను టీటీడీ అధికారులు కేవలం ఒక నెల ముందు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన తాము పని చేస్తున్నట్టు కళ్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ప్రశంసలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు తప్ప కళ్యాణ్ ఉత్సవానికి మూడు నెలల ముందు పనులు ఎందుకు ప్రారంభించారో టీటీడీ అధికారులకు ఎరుకని ఆయన విమర్శించారు.
అభివృద్ధిపనులు నాసిరకంగా జరుగుతున్నాయంటూ లోకల్ మీడియాలో పత్రికల్లో ప్రముఖంగా ప్రచురిస్తున్న కూడా టీటీడీ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని ఆయన ఆరోపించారు. టిటిడి బోర్డు సమావేశంలో తీసుకున్న మేరకు నిధులు కేటాయించిన మేరకు పనులను పూర్తి చేయడంలో ప్రతి ఏడాది టీటీడీ అధికారుల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందని ఆయన అన్నారు. అభివృద్ధి పనుల ను సకాలంలో పూర్తి చేసేందుకు టీటీడీ ఇంజనీరింగశాఖ అధికారులు ఏళ్ల తరబడి ఒకే ప్రాంతంలో పాతుకు పోవడం వల్ల కాంట్రాక్టర్లతో ఉన్న చనువు కారణంగా పనులు నాసిరకంగానూనిదానంగానూనిర్వహిస్తూ నిర్దేశించిన కాలంలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీ మేడా విజయ శేఖర్ రెడ్డి తో పాటు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య డాక్టర్ శివకుమార్ చెరువు డైరెక్టర్ గుర్రంకొండ శ్రీనివాసులు, లేపాక సర్పంచ్ వెంకట నరసయ్య, నడింపల్లి దిలీప్, రాచపల్లి చౌడయ్య పెద్ద సంఖ్యలోటిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చౌటపల్లి ఆంజనేయ స్వామికి విశేష పూజలు.



**జన సముద్రం న్యూస్ మార్చి 27 పుల్లలచెరువు.**
మండలంలోని చౌటపల్లి లో వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామికి శ్రీరామ నవమి పండగ సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామిని, నాగేంద్ర స్వాములను భక్తితో పూజించి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ పూజారి కాసులనాటి శేష పణి శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులోని కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు స్వామి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

# కేక్కు కట్ చేసిన ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచు ఫెర్రర్.

**-యఫ్,సి,ఆర్,సి,ఏ పునరుద్ధరణ అనుమతితో సంబరాలు.**
**-రైతులుతో మాంచు కాసేపు మాట్లాడి భరోసా కల్పన.**
**- ఆర్డిటి సంస్థ ద్వారా అన్ని సేవలును కొనసాగిస్తాం.**
**- ఆ సంస్థ లబ్ధిదారులకు హామీ.**

**కుందుర్పి, మార్చి 27, జనసముద్రం న్యూస్ :**
గతంలోలాగే గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆర్డిటి సమస్తా అన్నిసేవలను ప్రతాపకారం నిరంతరం కొనసాగిస్తామని, అనంతపురం ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్, మాంచు పెర్రర్ హామీ ఇచ్చారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ,ఆర్,డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం యఫ్,సి,ఆర్ఏ పునరుద్ధరణ అనుమతులు మంజూరు చేసిన సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామీణ అభివృద్ధి సంస్థ,ప్రోగ్రామ్ డైరెక్టర్, మాంచు ఫెరర్ హాజరయ్యారు. తొలుత ఫాదర్ ఫెరర్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్,డి,టి,కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు, మాంచు ఫెరర్



ఈసందర్భంగా మాట్లాడుతూ .గతంలోలాగే ఆర్,డి,టి , సంస్థ ద్వారా అన్ని సేవలను నిరంతరం యధాప్రకారం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో తదుపరి కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించి ఆయన కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కొద్దిసేపు మాట్లాడి వారికి భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఆర్,డి,టి, సంస్థ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు , రైతులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 27 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి శుక్రవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.

# గుండెపోటుతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 27:**
కింద పేర్కొనబడిన వ్యక్తి పేరు అంజి,వయసు 45 సంవత్సరాలు . శుక్రవారంకళ్యాణ వేదిక సమీపంలో పనులు చేస్తూ ఆకస్మాత్తుగా గుండెనొప్పి రావడం తో , 108 అంబులెన్స్ లో రిమ్స్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు
మృతుని వివరాలు తెలియాల్సి ఉంది తెలిసిన వాళ్ళు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరని కోరుతున్నట్లు తెలిపారు
Si ఒంటిమిట్ట .9121100582,Ci ఒంటిమిట్ట సర్కిల్,9121100581



# వాడ వాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ఇనుగంటి వారి పేట గ్రామంలోని రామాలయం



ముగ్గుళ్ళ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**మార్చి 27/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు వాడ వాడలా ఘనంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈసందర్భంగామండలంలోనిమిర్తిపాడు,ఉండేశ్వరపురం, బొబ్బిలంక, జాలిముడి, కాటవరం, మూనికూడలి, రాజంపేట వెదుళ్ళపల్లి, రఘుదేవపురం, లంకూరు, వెల్లంపేట, చిన్న కొండేపూడి, పెద్ద కొండేపూడి, నల్గొండ, చీపురుపల్లి, రాపాక, సింగవరం, వంగలపూడి, రామచంద్రపురం, పురుషోత్తపట్నం గ్రామాలలో శ్రీరాముని కళ్యాణం ఉత్సవాలు నిర్వహించడం భక్తులతో కిటకిటలాడాయి. ఇనుగంటి వారి పేట గ్రామంలో కాపుల రామాలయం నందు కడియం గ్రామానికి చెందిన పల్ల సత్యనారాయణమూర్తి, ఆదిలక్ష్మి దంపతులచే ఆరాధ్యుల వెంకటనారాయణ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. ముగ్గుళ్ళ గ్రామంలోని కుమ్మరి రేవు వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నందు శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి స్వామి వారికి పంచామృత అభిషేక కార్యక్రమం ఆరాధ్యులసాయికుమార్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో పానకం మరియు ప్రసాదం వితరణ,పలుగ్రామాలలోఅన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

# చోరీకి గురైన ఆశ్రమ విద్యుత్ మోటార్ కేబుల్ వైర్

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 26**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓ రంపాడు గ్రామ పంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని రాళ్లచెరువు పల్లె రోడ్డు ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం విద్యుత్ మోటార్ కేబుల్ వైర్ 20 మీటర్ల మేర దాదాపు 5వేల రూపాయల విలువ చేసే కేబుల్ వైరు చోరీకి గురైనట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram